RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

**బంధం అంటే**
**మాట్లాడితే సంతోషం**
**కోప్పడితే భయం కలగాలి**
**కష్టం చెప్తే రిలాక్స్ అవ్వాలి**
**తప్పు చేస్తుంటే**
**కసిరి సరిచేయాలి**

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 192
శుక్రవారం, జూన్ 26, 2026, పేజీలు - 4 వెల : 2/-

# నేను గుంపు మేస్త్రీనే..

## నా గుంపే నా బలం, నా బలం ప్రతిష్ట..

**- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్:తనను గుంపు మేస్త్రీ అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తాను గుంపు మేస్త్రీనే అని తేల్చి చెప్పారు. తన గుంపే తనకు బలమని, ప్రతిష్ఠ అని పేర్కొన్నారు. కొందరు మాత్రం తాము దొరలు అని గొప్పలు చెప్పుకుంటారని విమర్శలు గుప్పించారు. తనకు సార్ అని పిలిపించుకోవడం కన్నా.. అన్నా అని పిలిపించుకోవడమే ఇష్టమని పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై వస్తున్న విమర్శలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. గతంలో సీఎం పదవి గురించి మాట్లాడుతూ.. గుంపు మేస్త్రీ తో



పోల్చినప్పటి నుంచి రేవంత్ రెడ్డిని గుంపు మేస్త్రీ అంటూ ప్రతిపక్షాలు, మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ గుంపు మేస్త్రీ అంటూ చేస్తున్న వ్యాఖ్యలు, ట్రోల్స్‌కు కౌంటర్ ఇస్తూ.. బీఆర్ఎస్ పాలనలో విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మించడంతో పాటు ఆ పార్టీకి గోరీ కట్టే మేస్త్రీని తానే అంటూ తీవ్రంగా స్పందించారు. అయినప్పటికీ ఈ విమర్శలు ఆగకపోవడంతో.. తాజాగా మరోసారి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తాను ఒక గుంపు మేస్త్రినే అంటూ మరోసారి స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. తనను చాలామంది అలా అవహేళన చేసినా తానేమీ పట్టించుకోనని.. ఏమీ అనుకోను అంటూ వ్యాఖ్యానించారు. తన గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తారని.. మంత్రులు, ఎమ్మెల్యేలను ఉద్దేశించి అన్నారు.

### కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమాన్ని

## బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాది

**: కేటీఆర్**



హైదరాబాద్:ఒక తప్పు మాత్రం చేసినం.. కార్యకర్తల గౌరవం కాపాడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. . చాలా మంది అన్నరు నాతో.. అన్నా పెన్షన్లు, కార్డులు, కల్యాణ లక్ష్మి ఆన్‌లైన్ అయిపాయే.. రైతు బంధు ఇస్తే అకౌంట్‌లో పడే. ఇక నా సంగతి ఏంది.. నన్ను ఎవరు పట్టించుకుంటరు.. ఊళ్లే పోయి అడగాలంటే నా గౌరవం ఎక్కడుంటది అని అన్నారు.. అందుకే ఇలాంటి చిన్నచిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీకు మాటిస్తున్నానన్నారు.వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం.. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్లు మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప వేరే ఆలోచన చేయలేదు. కానీ నేను మీకు మాటిస్తున్నా.. వచ్చే ఐదేళ్లు అట్లుండది.. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా.. వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని భరోసానిచ్చారు.

# "మీ నాన్న ఎక్కడ?"

### అసెంబ్లీ వేదికగా ఉదయనిధిని ప్రశ్నించిన విజయ్..



తమిళనాడు : తమిళనాడు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి, టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ విసిరిన 'మీ నాన్న ఎక్కడ?' అనే పొలిటికల్ పంచ్ ద్రవిడ రాజకీయాల్లో పెను సంచలనానికి దారితీసింది. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌ను టార్గెట్ చేస్తూ విజయ్ చేసిన ఈ పరోక్ష వ్యాఖ్యలపై డీఎంకే శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నాయి. దీనికి గట్టి కౌంటర్ ఇచ్చేలా, గత ఎన్నికల్లో ఓటమిపాలై సభకు దూరంగా ఉన్న మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్‌ను రాబోయే ఉపఎన్నికల ద్వారా తిరిగి అసెంబ్లీకి పంపేందుకు డీఎంకే రంగం సిద్ధం చేస్తోంది. తమిళనాడు రాజకీయాలు తీవ్ర రసవత్తరంగానే సాగుతున్నాయి. అయితే ఇటీవల అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత, సీఎం జోసెఫ్ విజయ్ చేసిన ఓ వ్యాఖ్య ఇప్పుడు ద్రవిడ రాజకీయాల్లో తీవ్ర సంచలనానికి కారణమైంది. సభలో విజయ్ ఒక కథను ప్రస్తావిస్తూ.. "మీ నాన్న ఎక్కడ?" అంటూ వేసిన పదునైన పరోక్ష విమర్శ తీవ్ర దుమారం రేపింది. ఇది ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌ను ఉద్దేశించి, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సభలో భగ్గుమన్నాయి.

# ఏం సాధించావని సువర్ణ అధ్యాయం..

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్:సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్లు మార్చినందుకు సంబురాలు చేసుకోవడం పక్కనపెట్టి.. కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆర్డీఎస్ నీటి వాటా విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై రేవంత్ రెడ్డి ఏదైనా స్పష్టమైన హామీ సాధించారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆంధ్రా వైపు ఉన్న ఆర్డీఎస్ తూములను శాశ్వతంగా మూసివేసేలా, ఆర్డీఎస్ ఆనకట్టకు మరమ్మతులు చేసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒప్పించారా అని నిలదీశారు. కర్ణాటక పరిధిలో ఉన్న ఆర్డీఎస్ కాలువకు తక్షణమే మరమ్మతులు చేసి, క్రమం తప్పకుండా నిర్వహించేలా ఆ రాష్ట్రం నుంచి హామీ తీసుకున్నారా అని అడిగారు. ఈ పనులు జరగకపోవడం వల్లే ఆర్డీఎస్ కింద తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటా ప్రతిసారీ కోల్పోవాల్సి



వస్తోందని తెలిపారు.కేవలం తుంగభద్ర డ్యామ్ గేట్లు మార్చినంత మాత్రాన తెలంగాణకు రావాల్సిన 15.90 టీఎంసీల నీరు ఎలా వస్తుందో రేవంత్ రెడ్డి చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.. గత 75 ఏళ్లుగా పాత గేట్లు పనిచేస్తూనే ఉన్నాయని.. అయినా కూడా ఆర్డీఎస్ ద్వారా తెలంగాణకు ఏనాడూ 5 టీఎంసీలకు మించి నీళ్లు రాలేదని గుర్తుచేశారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు మార్చడానికీ, తెలంగాణకు దక్కాల్సిన 15.90 టీఎంసీల నీటి వాటాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మరి ఈ కీలకమైన విషయంపై రేవంత్ రెడ్డి సాధించిన హామీ ఏమిటని ప్రశ్నించారు."సిస్టమ్ లాసెస్" అనే వాదనను రేవంత్ రెడ్డి ఎందుకు అంగీకరించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డులో ఈ "సిస్టమ్ లాసెస్" అనే విధానానికి అసలు గుర్తింపే లేదని తెలిపారు. ట్రైబ్యునల్ అవార్డు పరిధిలో లేని ఈ వాదనను అడ్డుపెట్టుకుని, తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను తగ్గించడానికి వీల్లేదని పేర్కొన్నారు.కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ పరిమితికి మించి వాడుకుంటున్న తీరును రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. కేసీ కెనాల్ కోసం సుంకేసుల వద్ద ఆంధ్రా ప్రభుత్వం ఏకంగా 39 టీఎంసీల నీటిని వాడుకుంటోంది. దీనికి తోడు, కర్ణాటకతో కుమ్మక్కై కేసీ కెనాల్‌కు వెళ్లాల్సిన దాదాపు 10 టీఎంసీల నదీ జలాలను తెలిపారు.

# బండి సంజయ్‌పై 107 కేసులున్నాయి..

## మా ఇంటికి భోజనానికి వచ్చినప్పుడు చెప్పారు

హైదరాబాద్:రాజకీయ నేతలపై ఉండే కేసుల విషయంలో మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనపై 23 కేసులు ఉన్నాయని అవే ఎక్కువ అని అనుకునేవాడిని అని గుర్తు చేసుకున్న లోకేష్.. జేసీ ప్రభాకర్ రెడ్డిపై 96 కేసులు ఉన్నాయని చెప్పారు. ఇక కేంద్రమంత్రి బండి సంజయ్‌పై 107 కేసులు ఉన్నాయని.. అయితే ఈ విషయాన్ని స్వయంగా ఆయనే తనతో చెప్పినట్లు గుర్తు చేసుకున్నారు.సాధారణంగా రాజకీయ నాయకులు అంటే చాలా కేసులు ఉంటాయి. ప్రజల తరపున పోరాటం చేసే సమయంలో.. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేసిన సమయంలో పోలీసులు కేసులు నమోదు చేస్తూనే ఉంటారు. ఇక కొన్ని తీవ్రమైన కేసుల్లో జైలుకు కూడా వెళ్లిన వారు చాలానే ఉంటారు. జైలుకు వెళ్లి వచ్చిన నాయకులు అయితే రాజకీయాల్లో మరింత ఎదుగుతూ ఉంటారు. ఎన్ని ఎక్కువ కేసులు ఉంటే.. ప్రజల్లో





అంత ఫాలోయింగ్ ఉంటుంది. అయితే కొన్ని వారు తప్పులు, అవినీతి, కుంభకోణాలు చేసిన కేసులు కూడా ఉంటాయి. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులపై ఉన్న కేసులకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తనపై 23 కేసులు ఉన్నాయని గుర్తు చేసుకున్న మంత్రి నారా లోకేష్.. ఈ కేసులు చాలా ఎక్కువ అని తాను మొదట అనుకునే వాడిని అని చెప్పారు. అయితే ఒకసారి టీడీపీ సీనియర్ నేత, జేసీ ప్రభాకర్ రెడ్డితో మాట్లాడుతూ ఎన్ని కేసులు ఉన్నాయి అని అడిగానని అప్పుడు ఆయన తనపై 96 కేసులు ఉన్నాయని సమాధానం చెప్పినట్లు గుర్తు చేసుకున్నారు. 96 కేసులు అంటే అవి చాలా ఎక్కువ అని తాను అనుకున్నానని వివరించారు.ఇక తెలంగాణ బీజేపీ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్.. తమ ఇంటికి భోజనానికి వచ్చారని పేర్కొన్న నారా లోకేష్.. ఆయతో సరదాగా నవ్వుతూ ఎన్ని కేసులు ఉన్నాయని అడిగానని చెప్పారు. దానికి ఆయన నవ్వుతూనే సమాధానం ఇస్తూ.. 'ఆ ఏం పెద్ద లేదు అబ్బా నావి 107 కేసులు" అని అన్నట్లు గుర్తు చేసకున్నారు. అన్ని కేసులు ఉన్నాయంటే.. బండి సంజయ్ ఎంత కష్టపడి ఉంటారని.. వ్యాఖ్యానించారు.

# పరువు నష్టం కేసు..

## రాహుల్ గాంధీ విచారం



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుడు కార్తికేయ సింగ్ చౌహాన్ తనపై దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో రాహుల్ గాంధీ స్పందించారు. కార్తికేయపై చేసిన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తున్నా నంటూ మధ్యప్రదేశ్ హైకోర్టులో మరో అప్లికేషన్ దాఖలు చేశారు.ఇంటర్నెట్ డెస్క్: కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుడు కార్తికేయ సింగ్ చౌహాన్ తనపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీ స్పందించారు. కార్తికేయపై చేసిన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తున్నానంటూ మధ్యప్రదేశ్ హైకోర్టులో మరో అప్లికేషన్ దాఖలు చేశారు. తన వ్యాఖ్యలు కార్తికేయను ఉద్దేశించినవి కావని తెలిపారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ప్రమోద్ కుమార్ అగర్వాల్ విచారణ చేపట్టనున్నారు.ఏమిటీ కేసు..2018లో జాభువాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ పనామా పేపర్ లిక్స్ అంశాన్ని ప్రస్తావించారు.

### ఇరాన్‌లో పాఠశాలపై అమెరికా క్షిపణుల దాడి..

# ఖండించిన ట్రంప్



వాషింగ్టన్, జూన్ 25: దక్షిణ ఇరాన్‌లోని మినాబ్‌లో పాఠశాలపై జరిగిన దాడిలో అమెరికా పాత్ర ఉందంటూ వస్తున్న వార్తలను డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. ఈ దాడికి ఎవరు బాధ్యులో ఎప్పటికీ తెలియకపోవచ్చునని ఆయన తెలిపారు. బుధవారం వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సమస్యను ఎప్పటికైనా పరిష్కరిస్తారో లేదో తనకు తెలియదని ఆయన స్పష్టం చేశారు. జరిగిన ఈ ఘటన చాలా భయంకరమైందని అభివర్ణించారు.కానీ అన్ని చోట్లా క్షిపణులు ఎగురుతున్నాయని తెలిపారు. అయితే ఈ దాడికి పాల్పడిన క్షిపణి అమెరికాదని ఎవరో అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అది తమ క్షిపణి కాకపోవచ్చునని పేర్కొన్నారు. అది అమెరికాదే అని నమ్మడానికి తనకు ఎలాంటి ఆధారాలు కనిపించడం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. అది తాము చేసిందని తాను అనుకోవడం లేదని చెప్పారు.ఈ దాడికి యూఎస్ దళాలే బాధ్యత వహించే అవకాశం ఉందని ఆ దేశ మిలటరీ అంతర్గత విచారణలో వెల్లడైందంటూ ఈ ఏడాది మార్చిలో రాయిటర్స్ వెల్లడించింది. దాంతో ఈ వ్యవహారాన్ని అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్.. దీనిపై విచారణకు చేపట్టి ప్రాథమికంగా ఏ నిర్ధారణకు రాలేదు.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త..

## విద్యుత్ శాఖలో ఉద్యోగాలు

అమరావతి: నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు అందించింది. విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేసింది. మొత్తం వివిధ విభాగాల్లో కలిపి మొత్తం 629 ఉద్యో గాలు భర్తీ చేయనున్నారు. ఈనెల 30 నుంచి జూలై 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. పూర్తి స్థాయి నోటిఫికేషన్ వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు చంద్రబాబు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగాలను భర్తీ చేసేందుకు తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంధన వనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఈ 629 ఏఈఈ ఉద్యోగాలు.. పలు



విభాగాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 27వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చని స్పష్టం చేశారు.ఈ మొత్తం 629 ఖాళీల్లో.. ట్రాన్స్‌కోలో 200 పోస్టులు, జెన్‌కోలో 100 పోస్టులు, ఈపీడీసీఎల్‌లో 135 పోస్టులు, ఎస్పీడీసీఎల్‌లో 134 పోస్టులు, సీపీడీసీఎల్‌లో 60 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. బీఈ, బీటెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. బీటెక్, బీఈల్లో ఎలక్ట్రికల్, సివిల్, టెలికాం, మెకానికల్ విభాగాల్లో పూర్తి చేసినవారు అర్హులని పేర్కొన్నారు.ఈ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు.. పరీక్ష సిలబస్, అభ్యర్థుల వయోపరిమితి వంటి నిబంధనలను రానున్న 2, 3 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచ ుతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పారదర్శక పద్ధతిలో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేస్తూ.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు.ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో కలిపి ఏపీజెన్‌కో పోస్టులను భర్తీ చేయనున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**జూన్ 25. హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో గురువారం ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల. సుహాసిని మనోజ్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక ఇందిరమ్మ ఇళ్ళను నిర్మాణం చేపట్టి బీద కుటుంబాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన కుటుంబాలను గుర్తించి పారదర్శకంగా పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను పేదలకు నిర్మాణం చేపట్టే అందించిందని దానిలో భాగంగానే ఈరోజు హుజురాబాద్ పట్టణంలో అనేక వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు పూర్తయిన వాటిని ప్రారంభోత్సవం చేసినట్లు టీన్ లో యజమానుల ముఖాల్లో చిరునవ్వు చూసామని ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ చొరవతో నియోజకవర్గ పరిధిలో వే లైన్లు నిర్మాణం చేపట్టి 80% పూర్తి చేయబడ్డాయని ఈ సందర్భంగా గృహ యజమానులు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ విడుదల ప్రణవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చైర్ పర్సన్ సుహాసిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్ , కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ తిరుపతి, కౌన్సిలర్స్ శ్రీలేఖ, సమ్మయ్య , మొగిలి , మున్సిపల్ ఏఈ నరేష్ , హౌసింగ్ ఏఈ రోజా వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి ఏఎస్ఐ కమల.




**జూన్ 25. హుజురాబాద్**

ప్రజలు ముఖ్యంగా యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిస కావడం వల్ల అనేక అనార్థాలు కలుగుతాయని ఏ ఎస్ ఐ కమల అన్నారు. గురువారం హుజరాబాద్ లో ఆమె పలువురికి మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ మాట్లాడుతూ మత్తుకు బానిస కావడం వల్ల యువకులు తమ జీవితాలను నష్టపోతున్నారని బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అంజలి, పలువురు యువకులు ,ప్రజలు, పాల్గొన్నారు.

# రాష్ట్రాల మధ్య పంచాయితీలు వద్దు

**జూన్ 25 । హైదరాబాద్**



హైదరాబాద్: రాష్ట్రాల మధ్య పంచాయితీలు పెట్టుకుని కేసులు పెట్టడం కంటే సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో పరస్పర సహకారం అవసరమని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నది జలాల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించడమే తమ లక్ష్యమని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ఇదే సందర్భంలో అంతర్గత వ్యవహారాల్లో అవసరం లేని వివాదాలు సృష్టించడం మానుకోవాలని, ప్రజల అవసరాలే ప్రభుత్వానికి ప్రధానమని స్పష్టం చేశారు.10 టీంసిని నీ రాష్ట్రంలోఅంతర్జాతీయ స్థాయి వాణిజ్య సదస్సులు, పెట్టుబడుల కోసం తెలంగాణ రాష్ట్రం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని, అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.

# రూ.50 కోట్ల అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం

**- అధికారులపై కలెక్టర్ ఆగ్రహం**



**జూన్ 25 । రామగుండం**

పెద్దపల్లి, రామగుండం ప్రాంతాల్లో చేపట్టాల్సిన సుమారు రూ.50 కోట్ల అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డీఎంఎఫ్టీలో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం కాకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు.గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జూలై రెండో వారంలోగా మంజూరైన మెజారిటీ పనులకు గ్రౌండింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు, తాగునీటి పథకాలు, విద్యాసంస్థలు, స్మశానవాటికల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.నరేగా నిధులను సమర్థంగా వినియోగించాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే 2బీహెచ్కే గృహాలకు విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రామగుండం నగరంలో పరిశుభ్రత, ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్, బ్లాక్ స్పాట్ల నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఆటో ఫైనాన్స్, పాత కక్షల నేపథ్యంలో యువకుడి దారుణ హత్య

**- 9 మంది నిందితుల అరెస్ట్**

**చేగుంట జూన్ 25 మెదక్ టుడే న్యూస్**

ఆటో ఫైనాన్స్ వివాదం, పెళ్లి గొడవల నేపథ్యంలో శంకరంపేట్ (ఆర్) మండలం సూరారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ యాట శ్రీధర్ (22)ను ఉద్దేశపూర్వకంగా ఆటోతో ఢీకొట్టి అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘోర హత్యకు పాల్పడిన తొమ్మిది మంది నిందితులను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మృతుడి తల్లి యాట శ్యామల ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. గతంలో ఆటో ఈఎంఐల విషయంలో నిందితురాలు తుపాకుల శోభతో ఏర్పడిన వివాదం, అలాగే ప్రధాన నిందితుడు రణబోయిన ప్రభు (ఏ-1) రెండో వివాహం విషయంలో శ్రీధర్ అమ్మాయి కుటుంబానికి మద్దతుగా నిలిచాడనే పాత కక్షలను మనసులో పెట్టుకొని నిందితులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారు.?ఈ నెల 22న శ్రీధర్ తన మేనల్లుడు ప్రభాకర్‌తో కలిసి బైక్‌పై వెళ్తుండగా, మక్కరాజ్‌పేట బ్రిడ్జ్ సమీపంలో నిందితులందరూ కలిసి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. శ్రీధర్ భయంతో బైక్‌ను ఆపకుండా వేగంగా ముందుకు వెళ్లడంతో, నిందితులు రెండు ఆటోల్లో వారిని తీవ్రంగా




వెంబడించారు. అనంతసాగర్ గ్రామ బస్ స్టాప్ సమీపంలోని శివాజీ విగ్రహం వద్దకు రాగానే, ప్రధాన నిందితుడు ప్రభు తాను నడుపుతున్న బజాజ్ ఆటోతో శ్రీధర్ బైక్‌ను వెనుక నుండి అతివేగంగా, ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీధర్ బైక్ పైనుంచి గాల్లోకి ఎగిరిపడి, అక్కడే ఉన్న సిమెంట్ దిమ్మెకు తల బలంగా గుద్దుకోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బైక్ వెనుక కూర్చున్న ప్రభాకర్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.?మృతుడి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. తూప్రాన్ డీఎస్పీ జె.నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో రామాయంపేట సీఐ బి. సైదా, చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి, నార్సింగ్ ఎస్ఐ సృజన, రామాయంపేట ఎస్సై బాలరాజు, మరియు సిబ్బందితో కలిసి దర్యాప్తును ముమ్మరం చేసి నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి నేరానికి ఉపయోగించిన రెండు ఆటోలు, 9 స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అత్యంత వేగంగా ఈ కేసును ఛేదించి నిందితులను కోర్టు ముందు ప్రవేశపెట్టిన రామాయంపేట సర్కిల్ పోలీస్ బృందాన్ని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, ప్రత్యేకంగా అభినందించారు.

# షాద్‌నగర్‌లో హత్య కేసు.. బాధిత కుటుంబం న్యాయం కోరుతోంది

- రైతుల ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంతో సంబంధం ఉందా..?
- అరవింద్, శివాజీలపై బంధువుల అనుమానాలు
- దర్యాప్తులో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ పోలీసులపై ఆరోపణలు
- నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



**(స్టాఫ్ రిపోర్టర్)షాద్‌నగర్,బిజినేపల్లి,జూన్,25,మెదక్ టుడే న్యూస్:**

బిజినేపల్లి మండలానికి చెందిన ఎండీ హాసన్ (30) షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 22వ తేదీ రాత్రి హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినప్పటికీ, విచారణ వేగం పట్ల మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



**ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం నేపథ్యం**


స్థానికుల కథనం ప్రకారం, అరవింద్, శివాజీ, ఎండీ హాసన్‌లు కలిసి మండలంలోని పలు గ్రామాల రైతుల నుంచి గత ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న, వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిలు నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో పలువురు రైతులు ఆందోళన చెందుతూ ఇటీవల బిజినేపల్లి పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

**హత్యపై పలు అనుమానాలు**

రైతుల బకాయిల అంశం వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో ఎండీ హాసన్ హత్యకు గురికావడం పలు అనుమానాలకు తావిస్తోంది. హత్యకు ముందు ముగ్గురు కలిసి షాద్‌నగర్ ప్రాంతంలో ఉన్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారికంగా పోలీసులు ఎలాంటి నిర్ధారణ చేయలేదు.

**భాగస్వాములపై బంధువుల ఆరోపణలు**

ఎండీ హాసన్ కుటుంబ సభ్యులు, బంధువులు అరవింద్, శివాజీలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఘటన వెనుక పూర్తి నిజాలు వెలుగులోకి తేవాలని, అనుమానితుల పాత్రపై



సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**పోలీసుల తీరుపై అసంతృప్తి**

హత్య జరిగి పలురోజులు గడిచినా కేసు దర్యాప్తులో ఆశించిన పురోగతి కనిపించడం లేదని, పోలీసులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**నిష్పక్షపాత దర్యాప్తు కోరుతున్న కుటుంబం**

హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, బాధ్యులెవరు అనే విషయాలను త్వరితగతిన వెలికితీసి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరుతున్నారు.

**పోలీసుల స్పందన**

ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, విచారణ పూర్తయ్యాక పూర్తి వివరాలను వెల్లడిస్తామని షాద్‌నగర్ పోలీసులు తెలిపారు.గమనిక: కుటుంబ సభ్యులు, బంధువులు చేసిన ఆరోపణలు వారి వాదనలు మాత్రమే. కేసు దర్యాప్తు కొనసాగుతున్నందున ఎవరిపైనా అధికారికంగా నేరారోపణలు నిర్ధారణ కాలేదు.

# ఏటీఎం నగదు చోరీ చేసింది తండ్రి కుమారులే - పోలీసుల అదుపులో నిందితులు

**హైదరాబాద్** నగరంలోని పాతబస్తీలో ఏటీఎం సొమ్ముతో డ్రైవర్ పరారైన ఘటనలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. కుమారుడితో కలిసి డ్రైవర్ శ్రీనివాస్ ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఐఎస్ సదన్ పీఎస్ పరిధిలో ఈ దొంగతనానికి జరిగిన విషయం తెలిసిందే. ముందస్తు ప్రణాళికతోనే రూ.17 లక్షల దొంగతనం చేసిన తండ్రీకొడుకులు ద్విచక్రవాహనంపై పరారైనట్లు పోలీసులు స్పష్టం చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులు తండ్రీకొడుకులను గుర్తించారు. ఉప్పుగూడలోని మరో కుమారుడికి శ్రీనివాస్ కొంత డబ్బు అందించినట్లు విచారణలో తేలింది.పోలీసులు అదుపులో తండ్రీకుమారులు : కొద్ది నెలల క్రితమే ఏటీఎంలలో నగదు అమర్చే ఏజెన్సీ సంస్థలో శ్రీనివాస్ డ్రైవర్‌గా పనిలో చేశాడు. అప్పుల బాధతో దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో స్పష్టమైంది. జగిత్యాల సమీపంలో అత్తగారి ఇంటి వద్ద నిందితుడిని పట్టుకున్నట్లు తెలుస్తోంది. శ్రీనివాస్‌తో పాటు ఇద్దరు కుమారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారిస్తున్నట్లు సమాచారం. డబ్బు రికవరీ, కుట్రపై దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలో పోలీసు అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ చోరీకి సంబంధించిన




వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.అసలు ఏం జరిగిందంటే? : ఐఎస్ సదన్ పరిధిలో డబ్బు అమర్చే ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బంది కలీం అనే వ్యక్తి పర్యవేక్షణలో రూ.30 లక్షల నగదు ఉన్న బ్యాగులతో మూడు ఏటీఎంలలో డబ్బును అమర్చారు. ఈది బజార్ వికాస్ పాఠశాల ఎదురుగా ఏటీఎంలో అమర్చేందుకు ఏజెన్సీ సిబ్బంది ఏటీఎం రూమ్?లోకి వెళ్లారు. వాహనంలో డ్రైవర్ శ్రీనివాస్ మాత్రమే ఉన్నాడు. దీంతో అతడు రూ.17 లక్షలు ఉన్న బ్యాగ్‌ను తీసుకుని ద్విచక్రవాహనంపై పరారయ్యాడు.ఈ చోరీ విషయం తెలిసిన వెంటనే కలీం పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. పోలీసులు టీంలుగా ఏర్పడ్డారు. అనంరం నిందితుల గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల్లో దృశ్యాలు, నిందితుడి కాల్ లిస్టును పోలీసులు పరిశీలించారు. ఈ చోరీ కేసును వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కుమారుడితో కలిసి శ్రీనివాస్ ద్విచక్రవాహనంపై పక్కా ప్రణాళికతో పరారైనట్లు పోలీసులు గుర్తించారు.

# మరోసారి మెట్రో ఫేజ్-1 విలువల లెక్కింపు ఈసారి పూర్తిగా కేంద్రం పర్యవేక్షణలో

**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రోపై కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగిన చర్చల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్వీని వైష్ణవ్, ఖట్టర్‌లు ఓ నిర్ణయానికి వచ్చారు. మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్ విలువ నిర్ధారణను మరోసారి చేపట్టనున్నారు. ఈసారి పూర్తిగా కేంద్రం పర్యవేక్షణలోనే జరగనుంది. దీనికోసం ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించారు. వీరు మొదటిదశ ప్రాజెక్ట్ మదింపుతో సహా రెండోదశ విస్తరణ, ఇతర అంశాలపై తిరిగి సమగ్ర అధ్యయనం చేయనున్నారు. అయితే మదింపుకు సంబంధించి ఇంకా కేంద్రం నుంచి ఆదేశాలు వెలువడలేదు. వచ్చిన వెంటనే ఎస్‌బీఐ రంగంలోకి దిగనుంది. మదింపు ప్రక్రియ వచ్చేవారం నుంచి ప్రారంభిస్తారని సమాచారం.మదింపు ప్రక్రియపై సర్వత్రా ఆసక్తి : గతంలో మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించిన తర్వాత ప్రాజెక్ట్ విలువను లెక్కించారు. టెండర్? ప్రక్రియ ద్వారా ఐడీబీఐ క్యాపిటల్?కు మదింపు ప్రక్రియను అప్పగించారు. ఆ ఏజెన్సీ ఆర్థిక, న్యాయపరమైన అంశాలు లెక్కించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. నివేదికలోని వివరాల ఆధారంగా ఎస్‌బీఐ క్యాప్స్ తిగి



నిర్ధారణ చేస్తారా? లేక పూర్తిగా మొదటి నుంచి మదింపు చేపడతారా అనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తికరంగా మారింది.మొదటదశ ప్రాజెక్ట్ వివరాలు ఇవే! : మెట్రో ఆధ్వర్యంలో ఉన్న భూములు, మాల్స్, ప్రాజెక్ట్‌ను లెక్కించింది. నివేదిక ప్రకారం చూసుకుంటే రూ. 19,136 కోట్లు రెడీ టూ యూజ్? కింద ఉన్నాయి. అలాగే రూ. 22,102 కోట్లు ఫ్రీహోల్డ్ కింద ఉన్నాయని అంచనా వేశారు. సాంకేతిక అంశాల మదింపును దిల్లీ మెట్రో రైలు సంస్థ (డీఎంఆర్‌సీ)కు అనుబంధంగా ఉన్న దిల్లీ మెట్రో ఇంటర్నేషనల్ లిమిటెడ్(డీఎంఐఎల్) చేపట్టింది. దానికి సంబంధించిన నివేదికను సమర్పించారు. ఈ రెండు సంస్థలు ఇచ్చిన నివేదిక ఆధారంగా రూ. 15వేల కోట్లకు మెట్రోను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్కారు ఏప్రిల్ 29న ఎల్‌అండ్‌టీతో వాటా కొనుగోలు ఒప్పందం చేసుకుంది.మరోసారి లెక్కించిన మార్పులు ఉండవు! : ప్రస్తుతం మెట్రో లెక్కల కోసం కేంద్రం నిర్వహించిన ఎస్‌బీఐ క్యాప్స్ గతంలో రాష్ట్ర ప్రభుత్వం పిలిచిన టెండర్లలోనూ పాల్గొంది. కానీ అధిక ధర పలకటంతో అది ఎంపిక కాలేదు. అయినా గతంలో నిజాం షుగర్స్ టేకోవర్‌లో ఈ ఏజెన్సీ పాలుపంచుకుంది. అయితే మరోసారి మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్‌ను లెక్కించిన పెద్దగా మార్పులు ఉండవని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో ఐడీబీఐ క్యాపిటల్ కూడా పకడ్బందీగా మదింపు చేసిందన్నారు. ఆ నివేదికను ఎల్‌అండ్‌టీ కూడా క్రాస్‌చెక్ చేసుకుందని అధికారులు తెలిపారు. మెట్రోరైలుకు వేర్వేరు ప్రాంతాల్లో భూములు ఉన్నాయి. వాటి విలువలోనివేదికను ఎల్‌అండ్‌టీ కూడా క్రాస్‌చెక్ స్వల్ప హెచ్చుతగ్గులు తప్ప ప్రాజెక్ట్ విలువలో పెద్దగా తేడాలు ఉండవని అంటున్నారు.సీఎస్‌తో ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు భేటి : ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. దీంట్లో మెట్రోరైలు ఎండీ, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించి తాజాగా జరిగిన పరిణామాలను తెలిపారు. అలాగే దిల్లీలో జరిగిన చర్చల గురించి ఎల్‌అండ్‌టీ మెట్రోరైలు (హైదరాబాద్) ప్రతినిధులకు వివరించారు.

# హైదరాబాద్‌లో ఏటీఎం క్యాష్ దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, జూన్ 25 :** ఐఎస్ సదన్ పోలీసుస్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన ఏటీఎం నగదు దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఏటీఎం వ్యాన్ డ్రైవర్ శ్రీనివాస్‌తో పాటు మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 23వ తేదీన రెయిన్‌బజార్ - సంతోశ్‌నగర్ ప్రాంతంలోని ఓ ఏటీఎంలో నగదు నింపేందుకు ఏటీఎం సిబ్బంది వెళ్లారు. నగదు ట్రంక్ బాక్స్‌ను తీసుకుని సిబ్బంది ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించిన సమయంలో వ్యాన్‌ను బయట నిలిపి ఉంచారు. ఇదే అవకాశంగా భావించిన ఇద్దరు దుండగులు బైకుపై అక్కడికి చేరుకుని వ్యాన్‌లోని రూ.17 లక్షల నగదు ట్రంక్ పెట్టెను ఎత్తుకెళ్లారు. ఈ ఘటన అనంతరం కాసేపటికే ఏటీఎం వ్యాన్ డ్రైవర్ శ్రీనివాస్ కూడా కనిపించకుండా పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. దర్యాప్తులో డ్రైవర్ పాత్ర ఉన్నట్లు గుర్తించిన పోలీసులు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన ఆధారాల మేరకు మరో నిందితుడిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.




ఈ దోపిడీకి ముందస్తు ప్రణాళికతోనే డ్రైవర్ సహకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి కీలక సమాచారం సేకరిస్తున్నారు. వారు దోచుకెళ్లిన నగదును స్వాధీనం చేసుకునే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు.ఇప్పటికే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. అతడిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పోలీసులు అన్నారు. ఈ ఘటన నగరంలో ఏటీఎం నగదు రవాణా భద్రతపై మరోసారి చర్చకు దారితీసింది. నగదు తరలింపు సమయంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఎస్ఐఆర్ ను సీరియస్‌గా తీసుకోవాలి

**హైదరాబాద్, జూన్ 25:** పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్ఏలను నియమించామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్‌లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు.కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే ప్రక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి



అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్‌మ్యాప్ ఓటర్ లిస్ట్‌ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు. ప్రక్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా ప్రక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్‌వోలు బూత్‌ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్‌వైజర్‌ను పెడుతున్నామన్నారు. బీఎల్‌వోల తో నాయకులు నిరంతరం టచ్‌లో ఉండి.. ఎస్ఐఆర్ జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

# ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట

**హైదరాబాద్, జూన్ 25:** తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యశీతర ఉత్తర్వులు జారీ చేసింది.విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి కళాశాలలను ఫీజులు వసూలు చేయవద్దంటే వారు ఎలా నడుపుతారని కోర్టు ప్రశ్నించింది. అలానే ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని అడిగింది. బడ్జెట్ సెషన్ కూడా అయిపోయినట్టు ఉందని, ఇంకా బకాయిలు ఎందుకు రిలీజ్ చేయలేదని ప్రభుత్వాని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పెండింగ్ బకాయిలు ఎప్పటి లోగా చెల్లిస్తారో తెలపాలని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు15 లోపు బకాయిలు అన్ని క్లియర్ అవుతాయన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు.ఆగస్టు 15 లోపు బకాయిలు క్లియర్ అయితే ఆరోజే మా పిటిషన్లను వెనక్కి



తీసుకుంటామని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కోర్టుకు తెలిపాయి. మరోవైపు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి, కాలేజ్ యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని వారి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ బకాయిల ద్వారా 2,3,4 ఇయర్ స్టూడెంట్స్ నష్టపోకుండా చూడాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని వారి తరఫు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తదుపరి విచారణను మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.జీవో నంబర్ 9ని సవాల్ చేస్తూ ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు .. రాష్ట్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా.. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దంటే యాజమాన్యాలు ప్రైవేటు కాలేజీలను ఎలా నడుపుతారని నిలదీసింది. అదే సమయంలో రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. బడ్జెట్ సమావేశాలు కూడా అయిపోయాయని.. ఇంకా పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో కాలేజీలను నడపడం కష్టంగా మారిందని.. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి వేతనాలు చెల్లించడం కూడా కాలేజీలకు భారంగా మారిందని హైకోర్టు పేర్కొంది.ఈ క్రమంలోనే ప్రైవేటు కాలేజీలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను ఎప్పటి లోగా చెల్లిస్తారో చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఏడాది ఆగస్ట్ 15వ తేదీ లోపు అన్ని బకాయిలను క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు వాదనలు వినిపించిన లాయర్ హైకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రైవేటు కాలేజీల తరఫు వాదనలు వినిపిస్తున్న లాయర్.. ఆగస్టు 15వ తేదీ లోపు బకాయిలు మొత్తం క్లియర్ చేస్తే.. ఆరోజే తాము దాఖలు చేసిన పిటిషన్లను వెనక్కి తీసుకుంటామని హైకోర్టుకు విన్నవించారు.ఇక ఈ వ్యవహారంలో దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు తీవ్రంగా నలిగిపోతున్నారని విద్యార్థుల తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ పెండింగ్ బకాయిల ద్వారా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోర్టును కోరారు. ఈ ఏడాది కొత్తగా కాలేజీల్లో చేరే విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని.. విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.

# 6 నెలల్లో ఇళ్లు కట్టిస్తామన్నారు బిల్లులు తీసుకొని పోయినవాళ్లు మళ్లీ రాలేదు

**హైదరాబాద్, జూన్ 25:** పేదలకు ఆవాసం కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. అయితే నిధులను విడతల వారీగా వెయ్యటంతో కొందరు పేదలు ముందుగా ఇళ్లు కట్టుకో లేకపోయారు. ఓ సంస్థ ప్రతినిధులు అలాంటి లబ్ధిదారులను సంప్రదించారు. మొదట తమ సొంత వ్యయంతో ఇల్లు నిర్మిస్తామని, నిధులు మంజూరు అయ్యాకే డబ్బు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారి మాటలను నమ్మిన కొందరు అమాయకులు పనిని ఆ సంస్థకు అప్పగించారు. అయితే ఇక్కడ సీన్ రివర్స్ అయ్యి ంది. పునాది, లెంటల్ స్థాయి వరకు పూర్తి చేశాక విడుదలైన నిధులను తీసుకుని పరారయ్యారు. ఈ మోసం నార్సింగి, చేగుంట మండలం ఇబ్రహీంపూర్‌లో వెలుగులోకి వచ్చింది.అధికారులు సహకరించారని సమాచారం : ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ పాత పూరి గుడిసెలను తొలగించి, కొత్త నిర్మాణానికి




స్థలాలను సిద్ధం చేసుకున్నారు. ఈ దశలో, సదరు సంస్థ ప్రతినిధులు రంగంలోకి దిగి లబ్ధిదారుల నమ్మకాన్ని చూరగొన్నారు. ఆరు నెలల్లోనే కొత్త ఇళ్లు పూర్తవుతాయన్న హామీతో సంతోషించిన చాలా మంది తమ పాత ఇళ్లను కూల్చివేశారు.అద్దె ఇళ్లలో ఉండాల్సిన పరిస్థితి : ఆరు నెలల్లో గృహప్రవేశం చేయవచ్చన్న హామీతో నార్సింగిలో 19 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ బాధ్యతలను ఆ సంస్థకు అప్పగించారు. పునాది పనులు పూర్తయ్యాయి. బిల్లులు సమర్పించిన తర్వాత నిధులు కూడా విడుదలయ్యాయి. కానీ డబ్బు తీసుకున్న వెంటనే ఆ ప్రతినిధులు జాడ లేకుండా పోయారు. పాత ఇళ్లను కూల్చివేసి కొత్త నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో లబ్ధిదారులు ఇప్పుడు అద్దె ఇళ్లలో నివసించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సొంతంగా నిర్మాణం చేపట్టిన వారు ఇప్పటికే తమ కొత్త ఇళ్లలోకి మారారు.ఆరు నెలలుగా నిరీక్షణ : చేగుంటమండలం ఇబ్రహీంపూర్‌లో గుడిసెల్లో నివసిస్తున్న 14 పేద కుటుంబాలు తమ నివాసాలను కూల్చివేసి, నిర్మాణ బాధ్యతలను ఆ ఏజెన్సీకి అప్పగించాయి. ఆ ఏజెన్సీ పునాదులు, గోడలను లింటెల్ స్థాయి వరకు నిర్మించి ఆ తర్వాత అదృశ్యమైంది. ఈ పరిస్థితి గత ఆరు నెలలుగా కొనసాగుతోంది. ఆ కుటుంబాలు ఉన్నాయి.అధికారులే స్వయంగా : ఆ ఏజెన్సీ ప్రతినిధులను లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ అధికారులే స్వయంగా పరిచయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. చేగుంటలో ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ విషయంపై అధికారులను ప్రశ్నించారు. ఆ ఏజెన్సీ ప్రతినిధులు ఒక్కో లబ్ధిదారుడి నుంచి మంజూరైన రూ.లక్ష వరకు తీసుకుని పరారయ్యారు. "పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయిస్తాం. సదరు ఏజెన్సీ ప్రతినిధులకు ఇప్పటికే కఠిన హెచ్చరికలు జారీ చేశాం. నిర్ణీత ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు చేపడతాం. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని హౌసింగ్ డీఈఈ యాదగిరి తెలిపారు.

# అంగన్‌వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. అంగన్‌వాడీల రిక్రూట్ మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపింది అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. గురువారం ఆమె తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అంగన్‌వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. అంగన్‌వాడీలకు కేసీఆర్ ప్రభుత్వం పీఆర్సీ ఇచ్చిందన్నారు. ప్రతిసంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.కలెక్టర్లు ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయారు. అంగన్‌వాడీ రిక్రూట్ మెంట్ కు ఇచ్చిన కొత్త జీఓను మార్చాలన్నారు. మినీ అంగన్ వాడీలను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అప్ గ్రేడ్ చేశాం. మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క మేము అప్ గ్రేడ్ చేసిన వాటిని మరోసారి మినీ అంగన్ వాడీలను అప్ గ్రేడ్



చేస్తూ తొలి సంతకం పెట్టారని ఎద్దేవా చేశారు.ఇప్పటి వరకు వారికి జీతాలు ఇవ్వడం లేదు. అంగన్ వాడీ వ్యవస్థను అవినీతి మయం చేశారని మండిపడ్డారు. అంగన్ వాడీ టీచర్లకు రూ.13,650 జీతం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పారదర్శకంగా అంగన్ వాడీ నియామకాలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ వారి కార్యకర్తలకు దోచిపెట్టాలని చూస్తున్నదని మండిపడ్డారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు.. మరోసారి హైకోర్టు నోటీసులు




**హైదరాబాద్:** పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌం టర్ దాఖలు

# తెలంగాణ ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు.

**హైదరాబాద్ :** రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎక్సైజ్ శాఖ లో డిప్యూటీ కమిషనర్లు గా పనిచేస్తున్న అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మరికొందరికి కొత్తగా పోస్టింగులు ఇస్తూ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. మెదక్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న జె హరికిషన్‌ను సైబరాబాద్ డీసీగా, నల్గొండలో డీసీగా పనిచేస్తున్న ఏ శ్రీనివాస్‌రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ డీసీగా బదిలీ చేశారు.రంగారెడ్డి డీసీగా ఉన్న దశరథను టీజీబీసీఎల్ డీసీగా, ఖమ్మంలో డీసీగా ఉన్న జనార్దన్ రెడ్డి ఆదిలాబాద్ డీసీగా బదిలీ చేశారు. టీజీబీసీఎల్ ఆర్ఆర్-1లో ఉన్న దాతురాజు




గౌడ్‌ను వరంగల్ డీసీగా, నిజామాబాద్‌లో ఏసీగా ఉన్న వి.సోమిరెడ్డిని ఖమ్మం డీసీగా, కరీంనగర్ బీసీఎల్‌లో మేనేజర్‌గా ఉన్న రవీకుమార్‌ను కరీంనగర్ డీసీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీ లేబుల్స్‌లో పనిచేస్తున్న పి శ్రీధర్‌ను నిజామాబాద్ డీసీగా, హెడ్‌క్వార్టర్స్‌లో డీసీగా ఉన్న కె రఘురాంను రంగారెడ్డి డీసీగా, హైదరాబాద్ ఏసీగా ఉన్న ఏ అనిల్ కుమార్ రెడ్డిని ఈస్ట్ జాయింట్ డైరెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది.స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లో ఏసీగా ఉన్న పి ప్రణవిని మల్కాజిగిరి డీసీగా, మహబూబ్ నగర్ ఏఅనిల్ కుమార్ రెడ్డిని ఈస్ట్ జాయింట్ డైరెక్టర్‌గా సీ విజయ్ భాస్కర్ రెడ్డి డీసీ అక్కడే పదోన్నతి కల్పించింది. బ్రేవరీస్‌లో ఏసీగా ఉన్న చంద్రయ్యను మెదక్ డీసీగా, ఈస్ట్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న సీవీ శశిధర్ రెడ్డిని నల్గొండ డీసీగా బదిలీ చేసింది. బదిలీ అయిన అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..